

# చైల్డ్ నేమ్ ఈజ్ మేన

## మన్నెం శారద

ఆ రోజు మకర సంక్రాంతి.

స్నానం ముగించుకొని తన గదిలో కొచ్చింది సావిత్రి.

"అమ్మా, మంచంమీద కొత్త చీరపెట్టేను కట్టుకో" అంటూ అవతల గదిలోంచి అరిచేడు క్రిష్ణ.

"నాకెందుకురా కొత్త చీర! నీరజకివ్వు" అంది సావిత్రి.

తనకీ కొన్నానులే నువ్వు కట్టుకో" అన్నాడు తిరిగి రెట్టిస్తూ క్రిష్ణ.

ఆ మాట విని సావిత్రి పెదవులపై ముసి ముసి నవ్వులు కమ్ముకున్నాయి.

మనసు వున్న మినాటి నముద్రంలా పొంగి పోయింది.

ఆ నంతోషం కొడుకు కొత్త చీర కొన్నందుకు కాదు. కొడుకు హృదయంలో తనకింకా స్థానమున్నందుకు.

పెళ్ళి పీటలమీద కూర్చోగానే పెళ్ళాం కొంగు పట్టుకొని తల్లి వడిని మరచే ప్రబుద్ధుల శాతమే పెరిగిపోతున్న రోజుల్లో తన కొడుకు తనకింకా ప్రేమించి మంచి చెడు చూడటం తన అదృషం.

సావిత్రి కొత్త చీర మడతవిప్పి కట్టుకోబోతుంటే నీరజ వచ్చి "ఉండండి అత్తయ్యగారూ నేను వసువు పెడతాను" అంటూ చీర కొంగులకి వసువు అంటించింది.

కోడలు ఆ వని చేస్తుంటే సావిత్రి మనసు అదోలా అయ్యింది.

తాను ముత్తయిదువో, విధవరాలో తనకే తెలీదు. తాను వివాహితో, కన్యో అంతకన్నా తెలీదు.

ఆమె ఆలోచనలు గతంలో చొరబడ్డాయి.

వయసు ప్రాంగణంలో వెన్నెల ముగ్గులా వున్న తనని ప్రేమ ఉచ్చులో బంధించేడు రాఘవ. ఆమె అతన్ని నమ్మింది.


క్షణానికొక ఉత్తరంతో అతను ఆమె మనసుని పూర్తిగా ఆధీనం చేసుకున్నాడు.

పదహారు నంవత్సరాలు నరనరాల్లో జీర్ణించుకున్న గౌరవ మర్యాదలు, భయ భక్తులు, సాంప్రదాయాలు... అన్నీ అతనివల్ల ఏర్పడిన ఆకర్షణ ఆసాంతం తుడిచేసింది.

అంతే!

అన్నింటిని త్రెంచుకొని అతని వెంట నడిచింది.

అమ్మవారి గుడిలో అతను సావిత్రి నుదుటన బొట్టు పెట్టేడు. గుడి ప్రాంగణంలో



కొన్న పూనలదండ మెడలో వేసి అదే వున్నై
అన్నాడు.
ఆమె ఏమాత్రం అనుమానించలేదు.
గుండెలమీద దండచూసి గుండె పొంగి
పోయింది.
అతని ప్రేమకు గుర్తులు అవసరం లేదను
కుంది.
అతని పద సన్నిదే ఆలయ ప్రాంగణంగా
భావించింది.
అతనికి అణువణువుని అంకితం చేసు
కొంది.
దానికి ఫలితంగా క్రిష్ణ అణువుగా ఆమె
కడుపులో ఆకృతి దాల్చేడు.
ఆ క్షణం సావిత్రి గుండెలోంచి పొంగిన
ఆనందం వర్ణనాతీతం.
ఆమె రాఘవ ఒకటే నని... తమ ప్రేమని
మూసపోసిన ఆకృతి తమ ముందు పదినె
లల్లో నిలవబోతుందన్న సంతోషం ఆమెను
నిలువ నివ్వలేదు.
రాఘవతో ఆ ఆనందం పంచుకోవాలని
ఆమె క్షణాలు యుగాలుగా ఎదురుచూసింది.
ఆ రాత్రి రాఘవ రాలేదు

ఆమె గుండె దడదడ లాడింది.
మొదటిసారి జరిగిందలా!
అతని మీద తనకి అనుమానం లేదు.
అతనికేం కీడు జరక్కూడదని అందరి
దేవుళ్ళని ప్రార్థించింది. తెల్లవారింది.
వెలుగు కాస్త ధైర్యాన్నిచ్చింది..
అతనికోసం గుమ్మంలోనే కాచుకుంది.
కార్తీక్ సంధ్యని చీకటి అతివేగంగా కాటే
సింది.
ఆమె భయం దుఖంగా మారింది.
వారం రోజుల తర్వాత అతను
తనని మోసం చేసేడన్న నిజాన్ని
గ్రహించి కుప్పకూలిపోయింది.
చేతికున్న గాజులు అమ్మి అప్పు ఎలు
తీర్చి వీధిలో కొచ్చింది.
ఆత్మహత్య చేసుకోవాలన్న ఆమె
నిర్ణయాన్ని కడుపులో క్రిష్ణ తుడిచేసేడు.
లేదు! తను చచ్చిపోదగ్గ!
చచ్చిపోయి తన కడుపులోని బిడ్డకు పుట్టే
హక్కుని పోగొట్టలేదు:
ఆమె లేని ధైర్యం తెచ్చుకొని పుట్టింటి గడప
తొక్కింది.
పరువుకోసం పేగు పాశాన్నే తెంచుకోగల
కన్నవారి కాఠిన్యం ఆమెను నిర్దాక్షిణ్యంగా
మెడపెట్టి అవతలికి గెంటింది.
ఆమె ఏడుస్తూ రోడ్డెక్కింది.

అగమ్యమైన ఆమె ప్రయాణానికి చేయూత యిచ్చి వడవ దాటించేడు ఆ ఊరి కామందు భూవతి.

"నాకేదన్నా వనిప్పించండి. నా పొట్ట నేను పోసుకుంటాను" అందామె చేతులు జోడించి.

భూవతి విలాసంగా నవ్వి "ఏం వని జేస్తావు నువ్వు! గట్టిగా నాలుగ్గిన్నెలు తోవగలవా?" అన్నాడు చుట్ట దమ్ములాగి వదల్తూ.

ఆమె బిక్కు బిక్కుమంటూ చూసింది.

"నేనోమాట చెబుతా ఇను. నీట్లోంచి తీసిన తామరతూడలా వున్నావు. వనులు చెయ్యటం నీవల్ల కాదు. చెడిన ఆడదానికి పెళ్ళి చెయ్యడం నావల్లకాదు. నిన్ను నేనుంచుకుంటాను. ఇష్టమయితే కబురు చెయ్. బలవంతం లేదు."

అతని మాటలకి ఆమె కళ్ళెర్రబడ్డాయి. ముక్కు అదిరింది.

భూవతి ఆమెవైపు క్రీగంట చూసి "నీక్కోవమొచ్చిందేమో! బాగా బతికిన పిల్లవి కదా. భేషజముంటుంది లే. ఊరికే మానవసేవ చెయ్యడానికి నేను బుద్ధుణ్ణి కాదు. భూవతిని" అంటూ అతను లేచి వెళ్ళిపోయేడు.

దిక్కులేదని, దుఖమొచ్చిందని శరీరం తన ధర్మం మానలేదు.

కడుపులో ఆకలి పోరాటం ప్రారంభమైంది.

నిన్నత్తువ, నీరసం ఆనరాని కోరుకుంటున్నాయి.

ముఖ్యంగా కడుపులోపెరుగుతున్న పిండం కదులుతూ నా నంగతేంటని ప్రశ్నిస్తోంది.

సావిత్రి జీవితంలో రాజీవడక తవ్వదని నిర్ణయించుకొంది.

భూవతికి కబురు చేసింది.

ఆమె నివాసం మారింది.

హోదా పెరిగింది.

మెడలో నగలు, జరీచీరలు వచ్చి వడ్డాయి.

"నాకు ప్రేమలూ దోవలూ తెలీవే సాయిత్రీ! సినిమా కథలు సెవ్వలేనుగాని నాకు నా పెళ్ళాం నాగమణీ ఎంతో... నువ్వూ అంతే! దేనికీ లోటువడకు!" అనేవాడు భూవతి నవ్వుతూ.

అతనన్నంత మాత్రాన లోకం ఆమెని భూవతి ఉంపుడుగత్తె అన్నారు గాని భార్య నలేదు.

సావిత్రి కివ్పుడెలా పిలిచినా ఇబ్బంది లేదు.

ఆర్థికంగా తానివ్పుడు హాయిగా వుంది.

క్రిష్ణ బాగా చదువుకొంటున్నాడు.

భూవతి వయసుపైబడి యివ్పుడు రావడం తగ్గించినా ఆమెకేం లోటు లేదు. పెద్దమేడ, కాలవ వక్కన పొలం, లక్షల ఖరీదు చేసే బంగారం వెండి అన్నీ వున్నాయామెకు.

క్రిష్ణ చదువు పూర్తయింది.

ఎవరో పిల్లని ప్రేమించేనని చెబితే సావిత్రి కాదనకుండా ఆ పెళ్ళి చేసింది. కాని కట్నం తీసుకోకపోగా తానే పుస్తెలతాడునుండి వడ్డాణం దాకా చేయించి కోడలికి పెట్టి మురిసిపోయింది.

కాకి ముక్కుకి దొండవండులా ఎన్నినగలు పెట్టినా నీ కోడలు నీ కొడుకు వక్కన వెండి పళ్ళెం వక్కన మట్టి మూకుడులా వుంది" అని నల్గురూ అంటే వాళ్ళని "ఓష్" అంటూ వారించిందామె.

"ఆ పిల్ల వింటే నొచ్చుకుంటుంది. వాడు ప్రేమించి మరీ చేసుకుంటున్నాడు. ఆ పిల్ల ఎంత మంచిది కాకపోతే మావాడిష్టవడతాడు" అంది సావిత్రి.

పెళ్ళయిన ఆర్నెల్లకి క్రిష్ణ భార్యతో నహా సావిత్రి దగ్గరకొచ్చేడు. ఉన్న నాలుగు రోజులూ నీరజ అత్తగారి అరికాలు నేలకి ఆనకుండా సేవలు చేసింది.

"ఉద్యోగంలో ఏం కలిసి రావడం లేదు. ఏదైనా వ్యాపారం చేద్దామనుకుంటున్నాను" అన్నాడు క్రిష్ణ ననుగుతూ.

సావిత్రి ఆప్యాయంగా నవ్వి "చెయ్యి" అంది.

"అదే.... పెట్టుబడి..."

"ఎంతవుతుంది?"

"ఒక పార్ట్‌నర్ ఉన్నాడనుకో. నా వాటా వదిహేను లక్షలయితే... బాగుంటుంది."

సావిత్రి లోవలికెళ్ళి బంగారప్పెట్టె తెచ్చి అతని ముందు పెట్టింది. అది చాలదేమోనని రెండు తెల్ల కాగితాల మీద నంతకం పెట్టింది.

క్రిష్ణ నీరజ కళ్ళు మెరిసేయి.

వీళ్ళెళ్ళి పోయేరు.

క్రిష్ణ ఎన్నిసార్లు రమ్మన్నా ఆమె తన మేడలో ఒంటరిగానే వుంటుంది కాని రాదు.

చివరికివ్పుడు అతను వదేవదే బ్రతిమాలంగా వండక్కి వచ్చింది.

"అమ్మా!"

కొడుకు పిలువుకి సావిత్రి ఈ లోకంలో కొచ్చింది. సావిత్రి హాల్లో కొచ్చింది మెల్లిగా.

"రామ్మా, టిఫిన్ తిందువుగాని" అన్నాడు క్రిష్ణ ఆప్యాయంగా.

సావిత్రి టిఫిన్ చేస్తుండగా నీరజ అత్తగారి చెవులకేసి చూసి" మీ డైమండ్ దిద్దులు చాలా బాగా మెరుస్తున్నాయి." అంది.

"ఏం, వాటిమీద కన్నేసేవా?" అన్నాడు క్రిష కొంటెగా.

"బాగుంది. నాకేం అంత ఆశలేదు" అంది నీరజ మూతి ముడిచి.

"ఉంటే తప్పేంటి, నీకు గాక యివెవరికి చెందుతాయి. తీసుకో!" అంటూ సావిత్రి వాటిని తీసి కోడలి చేతిలో పెట్టింది.

**********

ఆ సాయంత్రం సావిత్రి తోచక వీధి వాకిట్లో కూర్చుని వినుగెత్తి లోవలికొచ్చింది.

కొడుకు కోడలు ఏదో నన్నగా మాట్లాడుకుంటున్నారు.

వినకూడదనుకున్నా తన పేరే వినబడటంతో ఆసక్తిగా వింది సావిత్రి.

"వచ్చి వారం దాటింది. ఇంకా తిష్టవేసిందేంటి?" అంది నీరజ వినుగ్గా.

"అన్యాయం! మొన్నే రెండు లక్షల ఖరీదు చేసే డైమండ్స్ తీసుకున్నావు!" అన్నాడు క్రిష్ణ నవ్వుతూ.

**మంచి లాయర్**

"ఏమయ్య లాయరూ! కోర్టులో నా కేసు ఓడిపోయినట్టే గదా? ఈసారి హత్యకేసు ఒకటి వాదించాల నీకు తెలిసిన మంచి లాయరెవరో చెప్పవోయ్ !" అడిగాడు భీమారావు.

"ఈ కేసు ఏదో దురదృష్టం కొద్దీ ఓడిపోయాం. ఈసారి తప్పకుండా గెలుస్తాం. ఎవరో ఎందుకు? నేను లేనూ వాదించటానికి!" చెప్పాడు లాయర్.

"నువ్వెలాగుంటావు? ఇప్పుడు నేను హత్య చేయబోయేది నిన్నే!"

— నరమళ్ళ శ్రీనువాస్

"అయితే మాత్రం! ఆ చెడిపోయిన మనిషి నా యింట్లో తిరుగుతుంటే నా ప్రాణం సిగ్గుతో చచ్చిపోతున్నది. మీ మావగారేరి అని ఎవరైనా అనడిగితే తల కొట్టేసినట్లుంది" అంది నీరజ చిరాగ్గా.

"తొందరపడకు. ఇంకా ఆవిడపేర మేడ వుంది. అది కూడా లాగేసుకుంటే... ఆవిడతో పనుండదు" క్రిష్ణ మాటలు విని ఆమె హృదయం పగిలిపోయింది.

వెంటనే ఆవేశంగా వెళ్ళి మేడ అతనికి రాసేస్తున్నట్లు కాగితాలమీద సంతకం పెట్టి అతని మొహాన్న పడేసి "వస్తానమ్మా! మీకు నామీద గౌరవముండి పిలిచేరనుకున్నాను గాని డబ్బు కోసం నటిస్తున్నారని తెలీదు. నా వలన మీకంత అవమానంగా వుంటే యింకెప్పుడూ రాను" అంటూ సావిత్రి ఏడుస్తూ బయట కొచ్చేసింది.

*********

ఈ పది సంవత్సరాలలో సావిత్రి తిరిగెప్పుడూ కొడుకు యింటి గడప తొక్కలేదు.

ఎప్పుడైనా కొడుకు పది రూపాయలు పంపినా ఆమె వెంటనే తిప్పి పంపేది.

*********

క్రిష్ణ నీరసంగా కుర్చీలో కూర్చున్నాడు.

"ఏమన్నాడు డాక్టరు?" అనడిగింది నీరజ.

"మళ్ళీ ఆపరేషనంట! నేనింక చేయించుకోలేనే! పైగాడబ్బులేదు" అన్నాడు క్రిష్ణ బాధగా.

నీరజ చిన్నగా నిట్టూర్చింది.

"నిక్షేపమైన ఉద్యోగం వదలి వ్యాపారం పేరుతో ఆస్తంతా ఆర్పేసేరు. ఇప్పుడేం చేస్తాం!"

క్రిష్ణ భార్యవైపు చూసి "అసలే బాధలో వున్నాను. ఇప్పుడా దెప్పడం" అన్నాడు అసహనంగా.

"మీకీ సంగతి తెలుసా?"

"ఏంటి?"

"మీ అమ్మకి మళ్ళీ ఆస్తి కలిసొచ్చిందట"

క్రిష్ణ బాధ మరచిపోయి నిటారుగా కూర్చున్నాడు.

"ఎక్కడిది!"

భూపతి భార్య, కొడుకు పడవ ప్రమాదంలో చచ్చిపోయేరంట. భూపతిపోతూ పోతూ తన ఆస్తినంతా మీ అమ్మకి రాసి చచ్చిపోయేడంట. అంటే అదంతా మీదేగా!" అంది నీరజ కళ్ళు చక్రల్లా తిప్పుతూ.

"కాని...మా అమ్మ నాకివ్వదు" అన్నాడు క్రిష్ణ నిస్పృహగా.

"ఎందుకివ్వదు?" అంటూ రెట్టించింది నీరజ.

"మనం ఏ మొహం పెట్టుకొని అడుగుతాం?"

"మన మొహాల! అంతా తేరగా వచ్చిందేగా!" అంది నీరజ నిరసనగా.

క్రిష్ణ భార్యవైపు సాలోచనగా చూశాడు.

"నా మాట విని వెళ్ళి నీ కష్టాలు చెప్పుకోండి. ఏ తల్లీ బిడ్డలమీద
పగ పెట్టుకోదు. వెళ్ళండి"

క్రిష్ణ సరేనని తల పంకించేడు.

అతను ఆ సాయంత్రం బయల్దేర బోతుండగా పోస్టుమాన్ వచ్చి టెలిగ్రాం అందించేడు.

"సావిత్రి ఎక్స్పైర్డ్!" అన్న మెసేజ్ చూసి క్రిష్ణ మొహం మ్లానమైంది.

"ఏంటది?"

"అమ్మ పోయిందట"

నీరజ ఆ టెలిగ్రాం లాక్కుని చూసి "లక్కంటే ఇలా వుండాలి. ఇక ఆస్తి అడిగే పని కూడా లేదు. కర్మకాండలు చేసి పిండాకూడు పెట్టి రండి" అంది నీరజ.

క్రిష్ణ భార్యమాట శిరసావహిస్తూ బయలేరేడు.

*********

"నేనుండగా ఎలక్ట్రికల్ క్రియేషన్ ఎందుకు చేసేరు?" అని అసహనంగా అక్కడే వున్న లాయర్ని అడిగేడు క్రిష్ణ.

"అలా ఆమె విల్లులో రాశారు కాబట్టి"

"విల్లా?"

"అవును. ఈ ఆస్తిలో మీకిక పూచిక పుల్ల యివ్వనవసరం లేదని కూడా రాశారు."

లాయరు మాటకి హతాశుడయి చూశాడు క్రిష్ణ.

"అవును కావాలంటే ఆవిడ మీ పేరన రాసి అందజేయమన్న ఈ ఉత్తరం చదవండి" అంటూ ఓ కవరందించేడు లాయర్.

క్రిష్ణ కవరుచించి ఆ ఉత్తరం చదివేడు.

క్రిష్ణకి,

నేను చనిపోగానే నీవు వస్తావని నాకు తెలును. చెడిపోయిన ఓ స్త్రీకి కర్మకాండలు చేసే దుర్గతి నీకు పట్టకూడదని నేను ముందుగానే నా ఏర్పాట్లు నేను చేసుకున్నాను. నిజమే! నీ పరిభాషలో నేను చెడిపోయేను. చదువు సంధ్యలు తెలీని నేను ప్రేమ పేరుతో ఓ మగవాడి నాటకానికి బలయి చెడిపోయేను. దిక్కులేక ఆశ్రయం కోరిన నన్ను కన్నవారే రోడ్డుపాలు చేస్తే గతిలేక చెడిపోయేను. ఆడదాన్నుండి ప్రతిఫలం పొందకుండా సాయపడలేనని ఆంక్షపెట్టిన మరో మగవాడి అండన చేరి నిన్ను కని పెంచేందుకు చెడిపోయేను. నేను చెడిపోవడమేమనేదే నిజమైతే నేను నీకు పంచిన రక్తమాంసాల్లో ఆ చెడు వుంది. నోరెండి కెవ్వుమని ఏడ్చిన నీకు నేను పట్టిన చనుబాలలో చెడు వుంది. నిన్ను మనిషిని చేసిన చదువులో.... నీకు వ్యాపారానికిచ్చిన డబ్బుల్లో, నువ్వుంటున్న మేడలో కూడా చెడు వుంది. అందుకే ఇకమీదట ఆ చెడుని నీకు పంచడం యిష్టంలేక, గతిలేక వ్యభిచరించి పయసు మళ్ళి అనాథలుగా బతుకుతున్న హీన చరితలకి ఈ ఆస్తి రాస్తున్నాను.

ఇట్లు
నీకు పుట్టుకనిచ్చిన ఓ హీనురాలు.

ఆ ఉత్తరం పూర్తి చేసే సరికి అతని కళ్ళు పూర్తిగా మసకబారేయి.

దించిన తల అలాగే పంచి అతను తిరుగు మొహం పట్టేడు.

*

## సిన్సియారిటి

"రంగారావు గారూ!... పోస్ట్!" గుమ్మంలో నుంచుని అరిచాడు పోస్ట్‌మాన్.

"మీ సిన్సియారిటి బంగారం కానూ! పివరికీ మనకి వచ్చిన ఉత్తరాలు కూడా ఇలా అరిచి ఇవ్వాలా?!" అని వాపోయింది పాపం ఆ పోస్ట్‌మాన్ భార్య.

## విశేషం

"ఎన్నడూ పది పైసలు కూడా బిచ్చం వెయ్యని అయ్యగారు ఇయాళ్ళ రూపాయి బిచ్చం వేశారేంట్రా?!"

"ఆ... అయ్యగారు ప్రక్కన ఉన్న ఆవిడ అమ్మగారు కాదులే... అందుకని!"

"... ..." సాయిగంగాధర్ చామర్తి
విజయవాడ.